క్లుప్తంగా

నేడు దగ్గుబాడులో జగనన్న సురక్ష

కారంచేడు: మండలంలోని దగ్గుబాడు, కారంచేడు-1 గ్రామ సచివాలయాల పరిధిలో శనివారం ఉదయం 9గంటల నుంచి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో డీ విజయలక్ష్మి, తహశీల్దారు ఎస్ వెంకటరత్నంలు శుక్రవారం సంయుక్త ప్రకటలో తెలిపారు. మండలంలోని దగ్గుబాడు, కారంచేడు గ్రామాలలోని రెండు గ్రామ సచివాలయాల వద్ద రెండు టీంల పర్యవేక్షణలో కార్యక్రమం కొనసాగిస్తామన్నారు. అవసరమైన, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

క్రీడా పరికరాలు అందజేత



విద్యార్థులకు క్రీడా పరికరాలు అందిస్తున్న దాత

జే.పంగులూరు: మండల పరిధిలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆ గ్రామానికి చెందిన దశరథరామయ్య క్రీడా పరికరాలను శుక్రవారం అందజేశారు. వాటిలో యోగా మ్యాట్స్-5, వాలీబాల్-3, ఫుట్‌బాల్-2, హ్యాండ్ బాల్-1, రింగ్స్-2 అందించినట్లు పాఠశాల హెచ్ఎం చందలూరు గిరిజ తెలిపారు. ఈ సందర్భంగా దాతకు పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల పీడీ కే ప్రతిమ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈ-కేవైసీ తప్పనిసరి



మాట్లాడుతున్న ఏవో వెంకటకృష్ణ

అద్దంకి: ప్రధాన మంత్రి కిసాన్ ఈ-కేవైసీ ఈ నెలాఖరులోపుగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ కోరారు. స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో ఆయన శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను, ఆధునిక యంత్రాలను ఉపయోగించి పెట్టుబడి తగ్గించుకుని అధిక లాభాలు పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి దీప్తి, ఏఈవో కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సంచాలకులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థిని ఎంపిక



పోలూరు లక్ష్మీసుమ

యద్దనపూడి: మండల కేంద్రమైన యద్దనపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని పోలూరు లక్ష్మీసుమ నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎంపికైందని హెచ్ఎం దేవేంద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థినికి ఆమెను పాఠశాల ఉపాధ్యాయులు, ఎంఈవో పుల్లెల సుబ్రమణ్యేశ్వరరావులు అభినందనలు తెలిపారు.

కొలతల్లో తేడాలొస్తే చర్యలు తప్పవు



వేయింగ్ మిషన్‌లకు సీలు వేసిన తూనికల విభాగం అధికారి

అద్దంకి రూరల్: తూనికలు, కొలతల్లో తేడాలొస్తే చర్యలు తీసుకుంటామని చీరాల లీగల్ ఇనస్పెక్టర్, తూనికల విభాగం శాఖ అధికారి కే నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం అద్దంలోని మార్కెట్ యార్డు ఎంఎల్‌సీ స్టాక్ పాయింట్ వద్ద 16 మంది ఎండీ ఆపరేటర్ల వేయింగ్ మిషన్‌లను తనిఖీ చేశారు. సీలు వేసి రశీదులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తూనికల విభాగం శాఖసిబ్బంది పాల్గొన్నారు.

శింగరకొండ దర్శిని

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయణం ఆషాఢ మాసం మృగశిర నక్షత్రం, త్రయోదశి తిథి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర శుక్రవారం తెలిపారు. క్షేత్రప్రాధాన్యం ఉన్న శనివారం ఆంజనేయస్వామికి ఇష్టమైన ఆకు పూజ చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని చెప్పారు. ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం, మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సువర్చలా సహిత దక్షిణాభిముఖ ప్రసన్నాంజనేయ స్వామి ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

వలంటీర్లకు వందనం

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు..

నా పేరు బైసాని వెంకటేశ్వర్లు. నేను ఇంకొల్లు సచివాలయం పరిధిలో నివాసముంటున్నాను. కోవిడ్ సమయంలో చేతిలో డబ్బులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నాను. ఆసమయంలో ఒకటో తేదీన ఇంటికి వచ్చి మరీ వలంటీర్ కొండపాటూరి అంకమ్మరావు పింఛను అందజేశాడు. వారందిస్తున్న సేవలను ఎట్టి పరిస్థితిలో తప్పు పట్టడానికి లేదు. గతంలో మేము పెన్షన్ కోసం పంచాయతీ కార్యాలయం చుట్టూ రోజుల తరబడి తిరుగుతూ పొద్దున్నే వెళ్లి సాయంత్రం వరకు వేచి ఉండే వాళ్లం. వలంటీర్‌లు వచ్చాక ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది.



వలంటీర్ అంకమ్మరావు నుంచి పింఛన్ అందుకుంటున్న వృద్ధుడు

వేకువ జామునే తలుపు తట్టి పింఛన్..

నా పేరు తుమ్మలపెంట సుబ్బారావు. మాది చినగంజాం పంచాయతీ పరిధిలోని సోపిరాల గ్రామం చినగంజాం-2 సచివాలయ పరిధిలో నివాసముంటున్నాను. ఒకటో తేదీ రాగానే నాకు వలంటీర్ టీ విజయ దుర్గ వేకువ జామున వచ్చి పింఛను నగదు నా చేతికి ఇచ్చి వెళ్తుంది. ఒక రోజు అయితే వేకువజామున వర్షం కురుస్తున్నా వర్షంలో వచ్చి మరి నిద్రలేపి నా పింఛను డబ్బులు చేతికి ఇచ్చి వెళ్లింది. వారి నుంచి ఇటువంటి సేవలు అందుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నాం.



వర్షంలో సుబ్బారావు పింఛన్ అందిస్తున్న వలంటీర్ విజయదుర్గ

సేవే లక్ష్యం.. సంతోషమే ఆశయం

చినగంజాం/కారంచేడు/మార్టూరు/యద్దనపూడి: వలంటీర్లు కేవలం ప్రభుత్వానికి ప్రజలకు వారధులు కాదు.. పథకాలు అందించే వరకు పనిచేయలేదు. ఆపత్కాలంలో ఉన్న ప్రజలను చూసి చలించిపోయి ఆదుకున్న కరణామయులు వలంటీర్లు. కరోనా సయమంలో అయితే ప్రాణాలను లెక్కచేయకుండా తమ సేవలు అందించారు. అంతేకాకుండా తమ పరిధిలో పారిశుద్ధ్యాన్ని సైతం మెరుగుపరిచారు. వర్షాకాలంలో వరదలు వస్తే ప్రజలను అప్రమత్తం చేశారు. ఇంటింటికీ తిరిగి జాగ్రత్తలు చెప్పి.. వారి ఆరోగ్యాన్ని సైతం చూసుకున్న సేవా తత్పరులు వలంటీర్లు.

వలంటీర్ అంటే మా కుటుంబ సభ్యుడే..



ప్రజల ఇంటివద్దకు చేరుస్తూ పనిచేస్తున్న వలంటీర్ల గురించి పవన్‌కల్యాణ్ నోటికి వచ్చినట్లు మాట్లాడటం దారుణం. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో మా ఇంటి వైపు చూడటానికి భయపడే రోజుల్లో కూడా మేమున్నామంటూ వలంటీర్లు ఇంటికి వచ్చి మాకు కావాల్సిన మందులు, నిత్యావసర సరుకులు అందించారు. మాకు ధైర్యం చెప్పిన తీరు ఇప్పటికి మేము మర్చిపోలేం. మాకు వలంటీర్ అంటే కుటుంబ సభ్యుడితో సమానం. వలంటీర్ల సేవలు ఎప్పటికీ ఇలాగే కొనసాగాలి.

టీ అరుణ్‌కుమార్, లబ్ధిదారుడు

ఆపద్బాంధవులు వలంటీర్లు..



మీరాబీకి ఆసుపత్రిలో పెన్షన్ అందిస్తున్న హుస్సేన్

నేను 2021లో డిసెంబర్ 3వ తేదీన నర్సరావుపేట ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందాను. మా సచివాలయ వలంటీర్ షేక్ హుస్సేన్ నా ఆర్థిక ఇబ్బంది గురించి తెలుసుకున్నాడు. నాకు పింఛను అవసరమని గుర్తించి నరసరావుపేట వచ్చి ఆసుపత్రిలో ఉన్న నాకు పెన్షన్ అందించాడు. వలంటీర్‌ల వలన నాలాంటి వృద్ధులకు ఎంతో మందికి మేలు జరుగుతోంది. ఇంటి దగ్గరే సేవలు అందుతున్నాయి. ప్రతి నెల ఒకటో తేదీన ఇంటికి వచ్చి పెన్షన్ అందిస్తున్న ఆపద్బాంధవులు వారు.

సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం



కొప్పెరపాడులో ధ్రువీకరణ పత్రం అందిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందిస్తున్న కరణం వెంకటేష్, మున్సిపల్ చైర్మన్

- సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష
- కార్యక్రమాల్లో పాల్గొన్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య, వెంకటేష్

జే.పంగులూరు/బల్లికురవ/అద్దంకి రూరల్: ముఖ్యమంత్రి జగనన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉప్పుమాగులూరు-2, కొప్పరపాడు గ్రామాల్లో 1618 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలను చైతన్య అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్, బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య, మండల ఉపాధ్యక్షుడు, ఐవీ సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు పీ.మహాలక్ష్మమ్మ, బండారు వెంకాయమ్మ, జేసీఎస్ కన్వీనర్ టి నరేష్, ప్రత్యేకాధికారులు శ్రీనివాసరావు, కల్పన, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, డీటీ రవికుమార్, తహసీల్దార్ కె. రవి బాబు, ఈవోఆర్డీ సుమతి, స్థానిక నేతలు కల్లి అంజనీ ప్రసాదరెడ్డి, చింతల శ్రీనివాసరావు, సెక్రటరీలు సీహెచ్ వరప్రసాదరెడ్డి, కేవీ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

జే పంగులూరు మండల పరిధిలోని తూర్పు కొప్పెరపాడు, రేణింగవరం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంలో కృష్ణచైతన్య పాల్గొని అర్హులకు ధ్రువపత్రాలు అందించారు. ఆదాయ ధ్రువీకరణ పత్రాలు 539, రైస్ కార్డులు 15, రైస్ కార్డుల్లో చేర్పులు 35, కౌలు రైతు గుర్తింపు కార్డులు 25 మందికి అందించినట్లు తెలిపారు. కార్యక్రమాలకు తహసీల్దార్ ఐ పద్మావతి, ఎంపీడీవో రామాంజినేయులు, మండల ఉపాధ్యక్షుడు యర్రం శ్రీనివాస రెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణి వెంకట సుబ్బారావు, సర్పంచ్‌లు ఎనికపాటి కళ్యాణి, హరిప్రసాద్‌రెడ్డి, వెంకట్రావు ఎంపీటీసీలు సింధూర అజిల్, నాగేశ్వరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరు మండలంలోని గురిజేపల్లి, ఏల్చూరు-2 గ్రామాల్లోని సచివాలయాల కృష్ణచైతన్య పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎల్. ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్, పద్మేష్, అనంతలక్ష్మీ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, స్థానిక నేతలు కాకాని రాధ కృష్ణమూర్తి, సర్పంచ్‌లు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారం..

చీరాల: ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కారం కావడానికి జగనన్న సురక్ష కార్యక్రమంతో ఎంతో మేలు జరుగుతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. శుక్రవారం చీరాల పట్టణంలోని గొల్లపాలెం-1,2 సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్ ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. సచివాలయాల పరిధిలో 1134 మందికి సర్టిఫికెట్లు మంజూరు చేశామన్నారు. వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందుతున్నాయన్నారు. ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి సారథ్యంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని మరింత బలోపేతం చేయడానికి మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రా రెడ్డి, డిఈ ఏసయ్య, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, కౌన్సిలర్ మించాల సాంబ శివరావు, దాసరి శారద, రామకృష్ణ, చుక్కా నాగలక్ష్మి, ఇందేటి కనకయ్య, పొత్తూరి సుబ్బయ్య, మల్లెల లలిత రాజశేఖర్, పులి వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, జేసీఎస్ మండల కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వేటపాలెం: మండల పరిధిలోని వేటపాలెం-1 రామన్నపేట-1 సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పాల్గొని సర్టిఫికెట్లు అందించారు. వేటపాలెంలో 420, రామన్నపేట 391 మంది లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ అశోక్‌వర్ధన్, ఏపీఎం శ్రీనివాసులు, సర్పంచ్ కందేటి రమణ, ప్రత్యేక అధికారి రాజాదెబోరా, ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మున్నంగి అరుణ్‌కుమార్, కట్టా జార్జి శ్యామేలు, అందేకృష్ణ, షేక్ ఖాదర్, బోడ్డు సుబ్బారావు, జిడుగు మస్తాన్, కార్యదర్శి సురేంద్ర, రాజశేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు



సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

అద్దంకి రూరల్: జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని వెంపరాల సచివాలయం పరిధిలోని వెంపరాల గ్రామంలో మొదటి రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. జగనన్నకు ప్రజల్లో వస్తున్నదరణ చూసి ఓర్వలేకనే చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్ కల్యాణ్‌లు అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలని లబ్ధిదారులను ఆయన కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, ఎంపీపీ అవిశెన జ్యోతి, గ్రామ సర్పంచ్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

బల్లికురవలో వైద్య శిబిరం రేపు

బల్లికురవ: గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి బల్లికురవ ఉన్నత పాఠశాలలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డీఆర్‌వో గోపాలకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు ఆదిత్య మల్టీ స్పెషాలిటీ వైద్యశాలచే మెదడు, గుండె, వెన్నుముక, నరాలు, కీళ్లకు సంబంధించి ఉచిత పరీక్షలతో మందులు పంపిణీ చేస్తామని చెప్పారు. ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా అవసరమైన వారికి గుంటూరు శస్త్ర చికిత్సలు చేయిస్తామని బల్లికురవతో పాటు పరిసర గ్రామాల్లోని ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వీఆర్వో తెలిపారు.

నిందితుడికి జైలుశిక్ష

అద్దంకి రూరల్: క్రిమినల్ కేసులో ముద్దాయికి రెండేళ్ల జైలు శిక్ష విధించింది కోర్టు. బందారు భూపాలుడుకి అద్దంకి ఏజేఈసీఎం శుక్రవారం రెండేళ్ల జైలు, రూ.2 వేలు జరిమానా విధించినట్లు సీఐ ఉమేష్ తెలిపారు. ముద్దాయిని నెల్లూరు జిల్లా జైలుకు తరలించారు. కేసును ప్రత్యేక శ్రద్ధతో చూపిన సీఐ ఉమేష్‌ను, కోర్టు కానిస్టేబుల్ బీవీ రమణను ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు.

వృద్ధులకు అన్నదానం

కారంచేడు: మండల కేంద్రమైన కారంచేడు చెరువుకట్ట మీద నిర్వహిస్తున్న విశ్వామిత్ర వృద్ధుల ఆశ్రమంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యాదవ జేఏసీ పర్చూరు నియోజకవర్గ కన్వీనర్ పాలేరు నాగరాజు తల్లి పాలేరు అంజమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని అన్నదానం చేశారు. వృద్ధులకు అవసరమైన పండ్లు, స్వీట్లుతో పాటు, మధ్యాన్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకురాలు కర్నేటి శ్రీదేవివర్మ, శ్రీనివాసరావు, రఘువీరవర్మ, కృష్ణశింహవర్మ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపుపై స్టే

పర్చూరు (చినగంజాం): పర్చూరులోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణల తొలగింపుపై హైకోర్టు స్టే విధించినట్లు పర్చూరు పంచాయతీ కార్యదర్శి గౌస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాంతో నేటి నుంచి మొదలు పెట్టాల్సిన ఆక్రమణల తొలగింపు ప్రక్రియ ఆగిపోయింది. స్టే ఎవరికి మంజూరు చేశారు.. ఎంతకాలం అమలులో ఉంటుందనే అంశాలు తెలియాల్సి ఉంది.

భగవద్గీత పారాయణం

చీరాల అర్బన్: పట్టణంలోని పాపరాజుతోటలోని రాధాకృష్ణ మందిరంలో శుక్రవారం రోహిణీ నక్షత్రం సందర్భంగా భగవద్గీత పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. షణ్ముక సీతారామాంజనేయ మహిళా సమాజం వారిచే భగవద్గీత 18 అధ్యాయముల పారాయణ నిర్వహించారు. అనంతరం 30 మంది బీదనారాయణులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మందిర అధ్యక్షులు నల్లూరి బ్రహ్మం, పి.నారాయణరావు, వలివేటి రామిశెట్టి, కె.రమేష్, తవ్వా బ్రహ్మజీ, పి.శివాంజనేయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం



మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

- నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్

వేటపాలెం: రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వైఎస్సార్ సీపీ చీరాల ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని రామన్నపేట ఆర్‌బీకేలో మమండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో జరిగే ప్రతి కార్యక్రమంలో రైతులకు అండగా ఉంటామని తెలిపారు. రైతుల సమస్యలన్నీ నేరుగా తెలుసుకొని వాటి పరిష్కరిస్తామన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, తహశీల్దార్ అశోక్‌వర్ధన్, ఎంపీడీవో శర్మ, ఏఓ కాశీవిశ్వనాథ్ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో సేవలు



లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ శ్రీలక్ష్మి



లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

చినగంజాం: జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని మండల ప్రత్యేకాధికారి సీహెచ్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం మండలంలోని చినగంజాం పంచాయతీ పరిధిలోని సచివాలయం-1,2లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. చినగంజాం-1లో తహసీల్దార్ పీ పార్వతి ఆధ్వర్యంలో 1145 మంది లబ్ధిదారులకు, చినగంజాం-2లో ఎంపీడీవో కే స్వరూపరాణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 851 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీటీ సుబ్బారావు, ఎంపీటీసీలు ఆమంచి వెంకట సుబ్బారావు, నల్లమోపు పద్మప్రియ, సర్పంచ్ రాయని ఆత్మారావు, ఉప సర్పంచ్ చెరుకూరి రాఘవరావు, మాజీ ఉప సర్పంచ్ ఏ శ్రీరామకృష్ణ, కార్యదర్శులు ఏ మస్తాన్‌రావు, సుబ్బారావు, ఏపీఎం అంజిబాబు. ఏఈపీఆర్ డీ దాసు, నాయకులు పల్లపోలు లక్ష్మీనారాయణ, ఎన్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అవసరమైన అన్ని సర్టిఫికెట్‌లు ప్రభుత్వం ఇంటికే తెచ్చి ఇస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంకొల్లు జెడ్పీటీసీ భవనం శ్రీలక్ష్మి అన్నారు. మండలంలోని వంకాయలపాడు, కొణికి గ్రామ సచివాలయాల్లో ఎంపీడీఓ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో 1645 మంది సర్టిపికెట్లు, కొణికి సచివాలయ పరిధిలో తహసీల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో 643 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రమేష్ కుమార్, ఇరిగేషన్ డీఈ, ఏపీఎం తేళ్ల మోహనరావు, సర్పంచ్‌లు జీ రత్నకుమారి, జీ కుమారి పాల్గొన్నారు.

పర్చూరు మండలంలోని తిమ్మరాజుపాలెం, నూతలపాడు గ్రామాల్లో లబ్ధిదారులకు 952 సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కే సంధ్యశ్రీ, ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్, జేసీఎస్ మండల కన్వీనర్ ఎం రాఘవయ్య, సర్పంచ్‌లు నూర్‌బాషా ఖాజాబీ, చిన్నయ్య పాల్గొన్నారు.

రైతులు పథకాలను ఉపయోగించుకోవాలి



మాట్లాడుతున్న వ్యవసాయ సంచాలకులు ఎఫ్రాయిమ్

చీరాల అర్బన్: వ్యవసాయ శాఖలో ఉండే పలు రకాల పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసారం పెంచేందుకు ఖరీఫ్ సీజన్‌లో పచ్చిరొట్ట పైర్ల విత్తనాల పంపిణీ, ఆర్‌బీకేలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ యంత్రసేవ పథకంలో అద్దె ప్రాతిపదికన పనిముట్లను అతి తక్కువ అద్దెతో రైతులు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బీ ఎఫ్రాయిమ్, ఏఓ సుమతి, డ్రైనేజి ఏఈ పవన్, ఇరిగేషన్ ఏఈ సంధ్య, బోర్డు మెంబర్లు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం చేపట్టాలి



నీరు నిలిచిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు

చీరాల అర్బన్: చీరాల ఆర్టీసీ బస్టాండ్ లోపలికి వచ్చే రోడ్డు గుంతల మయంగా మారిందని, మున్సిపాలిటీ అధికారులు రోడ్డును నిర్మించాలని డిపో మేనేజర్ జె.శ్యామల అన్నారు. శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్‌లో లోపలికి వచ్చే గేటు వద్ద ఏర్పడిన గుంతను మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు పరిశీలించారు. వర్షం పడినప్పుడు నీరు నిలిచిపోయి ప్రయాణికులు లోపలికి రావడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. అయితే రోడ్డు మున్సిపాలిటి పరిధిలో ఉండడంతో రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రయాణీకులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆమె మున్సిపల్ చైర్మన్‌ను కోరారు. స్పందించిన ఆయన రోడ్డు నిర్మాణానికి అంచనాలు తయారు చేసి త్వరలోనే రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు.